విశాలాంధ్ర
విజయనగరం
శనివారం 15, మార్చి 2025

జిల్లా స్థాయి మాథ్స్ ఒలింపియాడ్ పోటీల్లో శ్రీరామా స్కూల్ విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర-జామి: జిల్లా కేంద్రమైన విజయనగరంలోని ఎంఆర్ హైస్కూల్‌లో జరిగిన జిల్లా స్థాయి మాథ్స్ ఒలింపియాడ్ పోటీలలో మండలంలోని అలమండలో ఉన్న శ్రీరామా స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చారు. పాఠశాలలోని 3వతరగతి చదువుతున్న విద్యార్థులు రుద్రవర్మ, వర్షిణిలు, 5వతరగతి చదువుతున్న జయదీప్‌లు ప్రథమ స్థానాలు సాధించారని పాఠశాల యాజమాన్యం తెలిపింది. విద్యార్థులను యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్యకర్తల సంక్షేమమే తే.దే.పా. ధ్యేయం

ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోగల పార్టీ క్యాంపు కార్యాలయంలో కొత్తవలస మండలం పులివెందుల గ్రామానికి చెందిన మదీనా పైడిరాజు ల తేదాది డిసెంబర్ 20న రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కారణంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకుని బీమా రుసుము చెల్లించిన కారణంగా నామిని అయిన మదీనా రాముకు రెండు లక్షలు రూపాయలు బీమా నగదును అందజేసిన కారణంగా ఆమె మాట్లాడుతూ పార్టీయే ప్రాణంగా నిరంతరము పార్టీ కోసం పనిచేసే జీవితాన్ని త్యాగం చేసిన ప్రతి కార్యకర్తకు తమ పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలం అర్థాన్నపాలెం వద్దనున్న ఏపి మోడల్ స్కూల్లో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాటశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఆర్.పారిజాతం శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన పాటశాలల్లో 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మార్చి 31వ తేదీలోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, ఏప్రిల్ 20న మోడల్ స్కూల్లో ప్రవేశ పరీక్ష నిర్వహించి, ప్రభుత్వ నిభందల మేరకు మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తామని తెలిపారు. మరింత సమాచారం కొరకు పాఠశాలను సంప్రదించాలని కోరారు.

నగరానికి తాగునీటి పంపిణీ యథాతథం

విశాలాంధ్ర-విజయనగరం : మధుపాడ వాటర్ రిజర్వాయర్ నుండి విజయనగరానికి నీటి పంపిణీ జరపాల్సిన 750 కే.వి ట్రాన్స్ఫార్మర్ మరమత్తు పనులు పూర్తికావడంతో తాగునీటి పంపిణీని యథాతథం చేస్తున్నట్లు విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. గురువారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు మరమ్మతు పనులు చేపట్టినట్లు తెలిపారు. ట్రైల్ రన్ పూర్తి కావడంతో నీటి పంపిణీ చేపడుతున్నట్లు చెప్పారు. శనివారం నుండి యధావిధిగా తాగునీటి పంపిణీ జరుగుతుందని తెలిపారు.

జెడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిని సన్మానించిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : మండలం పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ నిన్న పాఠశాలలో గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యి, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ సైతం స్పందించిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింత రమణ మాస్టారును ఎమ్మెల్యే బేబీ నాయన దుశ్శాలువాతో సత్కరించి, వారి ఆలోచనను అభినందించారు. మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో పాఠశాలల విద్యా విధానాలలో భారీ మార్పులు రానున్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేవిధంగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

పెరుమాలి మోడల్ స్కూల్ స్థల దాత మృతి

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో పెరుమాలి మోడల్ స్కూల్‌కు అత్యంత లక్షలు విలువైన భూమిని అదే గ్రామానికి చెందిన ఎలోత్ు న అక్కయ్యమ్మ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందారు. ఈమె విశాఖపట్నంలోని పీఎం పాలెంలో ఉంటున్నారు. ఈమెకు పెరుమాలిలో భూములు ఉన్నాయి. కావున ఏపీ మోడల్ స్కూల్ స్థలం లక్షలు విలువ చేసే స్థలము అయినప్పటికీ ఆమె దాతృత్వం అలాంటిదే అని పలువురు అంటున్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు క్రీడా సామాగ్రి పంపిణీ

పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని వేపాడ శివారు బక్కునాడుపేటలో గల ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినిలకు నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాన్హీ ఖాళీ ప్రాజెక్ట్ వారి ఆధ్వర్యంలో క్రీడా సామాగ్రి పంపిణీ చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు తెలిపారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీలకు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేందుకే ఈ సామగ్రి పంపిణీ చేస్తున్నారని,ఈ ప్రాజెక్టులో భాగంగా నాంది ఫౌండేషన్ వారు ఆంధ్రప్రదేశ్ లోని అనకాపల్లి, అరుకు, విశాఖపట్నం, విజయనగరం, జిల్లాలోని 55 ఉన్నత పాఠశాలలో చదువుతున్న 6,7,8,9వ తరగతులు చదువుతున్న విద్యార్థినిలకు క్రీడలపై మక్కువ పెంచేందుకు గత పది సంవత్సరాలుగా క్రీడా సామాగ్రిల్లు పంచుతున్నట్లు తెలిపారు. ఈ పంపిణీ కార్యక్రమంలో విద్యార్థినిల తల్లిదండ్రులు నాంది ఫౌండేషన్ పిఈటీలు అనురాధ ఛాయాదేవి ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ రవాణాపై పోలీసులు మరోమారు ఉక్కుపాదం

రెండు జిల్లాల సరిహద్దుల్లో 175 పశువులను నిర్బంధించిన అక్రమార్కులు
కాబేలాకు తరలించకుండా అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-కొత్తవలస : మూగజీవాల్ని కబేలాకు తరలించి సొమ్ముచేసుకుందామనుకునే అక్రమార్కులపై జిల్లా పోలీసులు మరోమారు ఉక్కుపాదం మోపారు. గతనెల 28న ఇదే ప్రాంతంలో 202 పశువులను పోలీసులు అక్రమార్కుల చెర నుంచి కాపాడారు. మళ్ళీ పశువులను భారీ ఎత్తున అక్రమంగా కబేలాకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఖచ్చితమైన సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విజయనగరం, అనకాపల్లి జిల్లాల సరిహద్దు ప్రాంతాలైన సంతపాలెం గ్రామ శివారు ప్రాంతాల్లో గురువారం సాయంత్రం విజయనగరం టాస్క్ ఫోర్స్, కొత్తవలస పోలీసులు సంయుక్త దాడులు నిర్వహించారు. కొత్తవలస సిఐ షణ్ముఖరావు తన సిబ్బందితో కలిసి ముమ్మర దాడులు చేపట్టి అక్రమార్కులు భారీగా నిర్బంచిన సుమారు 175 పశువులను రక్షించారు. ఈ మేరకు సిఐ షణ్ముఖరావు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు విలేఖరులకు తెలిపారు. దుండగులు ఘటనా స్థలంలో పరారైనట్లు చెప్పారు. దుండగుల నుంచి కాపాడిన పశువులను ప్రస్తుతం సురక్షిత ప్రాంతానికి చేర్చి వాటికి నీరు, గడ్డి అందించి సంరక్షించినట్లు తెలిపారు. అనంతరం పశుసంవర్ధక శాఖ అధికారులకు సమాచారం అందించామని తెలిపారు.

ప్లాస్టిక్ నియంత్రణకు అందరూ సహకరించాలి

నగర పాలక కమిషనర్ పల్లి నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. ముఖ్యంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధానికి అందరూ కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ నియంత్రణా చర్యల్లో భాగంగా శుక్రవారం ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, పారిశుధ్య పర్యవేక్షకులతో కలిసి నగరంలో మార్కెట్ ప్రాంతంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాలపై దృష్టి సారించారు. టిఫిన్ దుకాణాలు, కిరణా దుకాణాలు, ఇతర బడ్డీల వద్ద సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగిస్తున్నారా, లేదా అని క్షేత్రస్థాయిలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. కొంతమంది సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగించడంతో అట్టి సామాగ్రిని స్వాధీనం చేసుకొని అపరాధ రుసుములను విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ పర్యావరణహితాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణగా ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు పరచాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వల్ల అనేక అనర్థాలు భవిష్యత్తులో కలుగుతాయన్నారు. కావున ఏ ఒక్కరు సింగిల్ యూజ్ ప్లాస్టిక్,అలాగే నిషేధిత ప్లాస్టిక్ వస్తువులను విక్రయించడం కానీ వినియోగించడం గాని చేయరాదన్నారు.

బ్రూసెల్లి వ్యాధితో పశువులకు ప్రమాదం

పశుసంవర్ధక సహాయ సంచాలకురాలు శారద

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రస్తుత సీజన్లో పశువులకు సోకుతున్న బ్రూ సెల్లి వ్యాధితో పశువులకు ప్రాణం జరిగే ప్రమాదం ఉందని చీపురుపల్లి పశుసంవర్ధక సహాయ సంచాలకురాలు ఆర్ శారద అన్నారు. శుక్రవారం నాడు చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో పశువులకు వ్యాధి నివారణ టీకాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల ఒకటి నుండి 31 వ తారీకు వరకు గ్రామాల వారీగా బ్రూ సెల్లి వ్యాధి నివారణ టీకాలను పశువులకు అందజేస్తున్నామని వివరించారు. నాలుగు నెలల వయసు నుండి ఎనిమిది నెలల వయసు వరకు గల ఆడదొడలకు ఈ వ్యాధి నివారణ టీకాలను అందజేయాలని రైతులకు సూచించారు. పశువుల జీవితకాలంలో ఒక్కసారైనా ఈ టీకాలు వేయించుకోవాలని ఆమె వివరించారు. పశువుల నుండి ఈ వ్యాధి మనుషులకు సోకే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి నివారణ టీకాను నిర్లక్ష్యం చేస్తే గర్భధారణ జరిగిన మూడు నెలల్లో పశువులకు గర్భ స్రావం జరిగే ప్రమాదం ఉందని ఆమె రైతులకు వివరించారు. ఈ వ్యాధి సోకడం ద్వారా నివారణ టీకాలను సకాలంలో అందజేయకపోతే రైతులు తీవ్ర నష్టం ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్య కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుని ఆవేదనను గుర్తించి ఎక్స్ వేదికగా స్పందించిన మంత్రి లోకేష్

విశాలాంధ్ర-బొబ్బిలి : సమాజంలో రోజు రోజుకు నైతిక విలువలు దిగజారి పోవడంతో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బుద్దులు చెప్పడానికి బెత్తంతో కొట్టి దండించేవారు. కాని నేడు కొంతమంది తల్లి దండ్రులు పిల్లలను దండన చేసిన ఉపాధ్యాయులపై దాడులు కేసులు పెడుతున్నారు. అందుకు బిన్నంగా బొబ్బిలి మండలంలోని పెంట జెడ్పీ హైస్కూల్ హెడ్మాస్టర్ చింత రమణ పిల్లల విద్యా పురోగతి అంతంతమాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని, విద్యార్థులను దండించడానికి భయపడుతున్నారు. అందుకు నిరసనగా విద్యార్థులు ముందు ఉపాధ్యాయుడు గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా విద్యాశాఖ మంత్రి లోకేష్ దృష్టికి చేరింది. హెడ్మాస్టరు ఆవేదనను అర్థం చేసుకున్న మంత్రి తన ఎక్స్ అకౌంట్ వేదికగా వీడియోను షేర్ చేసి, మాస్టారుకి ధైర్యం చెప్పారు.

మంత్రి నారా లోకేష్ మాటల్లో: హెడ్మాస్టరు అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టిస్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం నని నారా లోకేష్ అభినందనలు తెలిపారు.

మండల వైసీపీ అధ్యక్షుడిగా పిన్నింటి తమ్మునాయుడు నియామకం

విశాలాంధ్ర-డెంకాడ : నెల్లిమర్ల నియోజకవర్గంలోని డెంకాడ మండల వైసీపీ అధ్యక్షుడిగా

పిన్నింటి తమ్మునాయుడుని నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది ప్రస్తుతం తమ్ము నాయుడు వైస్ ఎంపీపీగా ఉన్నారు. ఈ సందర్భంగా తమ్మునాయుడు మాట్లాడుతూ మండలంలోని వైసిపి పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు అందర్నీ కలుపుకొని పనిచేస్తానని తెలిపారు. మండలంలోని వైసీపీ సర్పంచులు మరియు నాయకులు కార్యకర్తలు పిన్నింటి తమ్మి నాయుడుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిన్నింటి తమ్మునాయుడు, నెల్లిమర్ల నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు బడ్డుకొండ అప్పలనాయుడు ఆధ్వర్యంలో పినతాడివాడ గ్రామ సర్పంచ్ లెంక లక్ష్మణరావు డెంకాడ వైస్ సర్పంచ్ ఆదినారాయణ గుణుపూర్ పేట ఎంపీటీసీ సభ్యులు రామునాయుడు, మండలంలో గల వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ కలిపి సత్కరించడం జరిగింది.

మహిళల భద్రతకు భరోసాగా శక్తి మొబైల్ యాప్ : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్లోడు చేసుకొని, తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో పోలీసుల సహాయంను సులువుగా రక్షణ పొందవచ్చునన్నారు. ముఖ్యంగా మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయాల్లో శక్తి యాప్ రక్షణగా నిలుస్తుందన్నారు. ఆపద సమయాల్లో సదరు మహిళలు పోలీసులకు సమాచారంను అందించలేని పరిస్థితుల్లో కూడా ఈ మొబైల్ యాప్ పని చేస్తుందన్నారు. అటువంటి సమయాల్లో కేవలం మొబైల్ ఫోనును గాలిలో షేక్ చేసినా, వారున్న లొకేషను, ఆడియో, వీడియో వివరాలు దగ్గరలో ఉన్న పోలీసు స్టేషనుకు చేరుతాయని, తద్వారా పోలీసులు సకాలంలో స్పందించి, కారకులైన వ్యక్తులపై చర్యలు చేపట్టి, వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. కావున, ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోనులో తప్పనిసరిగా శక్తియాప్ ను డౌన్లోడు చేసుకొని, రిజిస్ట్రేషను చేసుకోవాలని పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థినులు తాము ఆపదలో ఉన్నామని భావిస్తే యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ప్రెస్ చేయాలన్నారు. రాత్రి సమయాల్లో మహిళలు నైట్ షెల్టర్లలో వేచి ఉండేందుకు దగ్గరలో ఉన్న నైట్ షెల్టర్ల వివరాలు, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, హక్కులు, సమీపంలోని పోలీసు స్టేషన్ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో నూతనంగా ఏర్పడిన శక్తి టీమ్స్ జిల్లాలోని ఆర్టీసి కాంప్లెక్సులు, బస్టాపులు, రైల్వే స్టేషన్లు, ముఖ్య కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించామన్నారు. ఈ బృందాలు ఎస్ఐల ఆధ్వర్యంలో మఫ్టీలో వివిధ ప్రాంతాలను సందర్శిస్తూ, మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల అవగాహన కల్పిస్తున్నట్లుగా తెలిపారు.

వైసీపీ మండల పార్టీ అధ్యక్షునిగా గొర్లె రవికుమార్

విశాలాంధ్ర-జామి: జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులను నియమించడం జరిగింది. అందులో భాగంగా జామి మండల పార్టీ అధ్యక్షునిగా గొర్లె రవికుమార్‌ను మరోసారి కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షునిగా రవికుమార్ పనిచేస్తున్నారు. మండలంలోని పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేస్తున్నారు. అన్ని పంచాయతీలలో సర్పంచ్‌లను, ఎంపిటిసిలను వైసీపీ పరం చేయడంలో ఆయన కీలకంగా వ్యవహరించారు. రవికుమార్‌ను పార్టీ అధ్యక్షునిగా నియమించడం పట్ల మండలంలోని పలువురు నేతలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేత

విశాలాంధ్ర-తెర్లాం : మండలంలో పాములవలస గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు సురేష్ తెలిపిన వివరాల మేరకు బేబీనాయన బొబ్బిలి క్యాంప్ ఆఫీస్ నందు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును పాములవలస గ్రామ కాపురస్తులు కొట్నాన భువనేశ్వరి గణపతిరావుకి బ్రెయిన్ సర్జరీకి సుమారు 6 లక్షల రూపాయలు ఖర్చు అయింది. దీనికి సంబంధించి ఎమ్మెల్యే ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేయడం జరిగింది. దీంతో శుక్రవారం 2,73,500 రూపాయలు చెక్కును బాధిత కుటుంబానికి అందించారని ఒక ప్రకటనలో సురేష్ విలేకరులతో తెలిపారు.

అగ్ని ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-రామభద్రపురం : అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని బాడంగి అగ్నిమాక శాఖధికారి రామ సూర్యరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా మహిళలు ఇంటిలో దీపం వెలిగించేటప్పుడు ఒత్తు ఆరిపోయే వరకు జాగ్రత్తగా గమనిస్తూ ఉండాలని అన్నారు. దీపం వెలిగేటప్పుడుఉండే వత్తు ఎలుకలు తీసుకుపోతున్నప్పుడు ప్రమాదవశాత్తు పూరిల్లులు అయితే కాలిపోవడానికి ఎక్కువగా అవకాశాలు ఉంటాయని అన్నారు. అలాగే షార్ట్ సర్క్యూట్ జరిగేటప్పుడు వెంటనే మీటర్ దగ్గర మెయిన్ ఆఫ్ చేయాలని కోరారు. అలాగే బహిరంగ ప్రదేశాలలో చుట్టా బిడి సిగరెట్ కాల్చేటప్పుడు వాటిని ఆర్పి వేసి బయటపడి వేయాలని అన్నారు. ఏదైనా అగ్నికిఆహుతి అయ్యేటప్పుడు స్థానికంగా ఉండే ఫైర్ స్టేషన్ ఫోన్ చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో బాడంగి అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-డెంకాడ : మండలంలోని డెంకాడ గ్రామ జనసేన నాయకులు నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు పిఠాపురంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు డెంకాడ గ్రామం నుండి పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో వాహనాలతో తరలి వెళ్ళినారు.

ఆర్‌జెడిని కలిసిన ఎస్టీయు నాయకులు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పధోన్నతలుబదిలీలుషెడ్యూల్లో వున్న లోపాలు ను సరి చేయాలని ఎస్టియు ఆధ్వర్యంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు (పాఠశాల విద్యాశాఖ) ఆర్‌జెడి కె.విజయ భాస్కర్, డీఈవో మాణిక్యం నాయుడు కు వినపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కే జోగారావు, ప్రధాన కార్యదర్శి చిప్పాడ సూరిబాబు మాట్లాడుతూ సీనియారిటీ జాబితాలను మెరిట్ కమ్ రోస్టర్ లిస్ట్ ఆధారంగాఇవ్వాలన్నారు. తరగతిలు, మ్యాపింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఎంసి కమిటీ అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. ఇంకా బకాయ పడి వున్న 50%, పాఠశాల నిర్వహణ నిధులు చెల్లించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలు (సరెండర్ లీవ్ బకాయిలు) పి.యఫ్‌లు ఏపీజీఎల్ఐ బకాయిలు ఇవ్వాలన్నారు కోరారు. ఈకార్యక్రమలో రాష్ట్ర కౌన్సిలర్ ఎం.మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు టి నాగేశ్వరరావు, ఎస్.బంగారయ్య,జిల్లా కార్యదర్శిలు, పి.రాంబాబు, జి.ఎస్.ఎ.నాయుడు పి.రమణ పాల్గొన్నారు.

గిరిజనుల కోరిక మేరకు భూములు పరిశీలించిన ఆర్డీవో దాట్ల కీర్తి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పెద్దకృష్ణరాజపురం పంచాయతీ శివారు గదబవలసకు చెందిన గిరిజన సాగులో ఉన్న ప్రభుత్వ భూములు కొండ పోరంబోకు భూములను విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి శుక్రవారం గ్రామాన్ని సందర్శించి భూములను పరిశీలించారు. గదబవలస గిరిజనుల కోరిక మేరకు గ్రామంలో గల గిరిజన రైతులతో సమావేశము నిర్వహించారు.గిరిజనులు సాగు చేస్తున్న భూములు విషయమై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.సర్వే నెంబర్ 5-1,2,3 ఇనాం భూములు అలాగే ప్రభుత్వ భూమి, కొండ పోరంబోకు సర్వే నెంబర్ 1, సర్వే నంబర్ 3 నందు ఆక్రమణ చేసి సాగు చేసుకుంటున్న భూములకు అతుకుబడి చేసి పట్టాలు ఇవ్వవలసిందిగా గిరిజనులు కోరారు. ఈ విషయమై ఆర్డీఓ దాట్ల కీర్తి స్పందించి భూములను తనిఖీ చేసి సవివరమైన నివేదికనుసమర్పించవలసిందిగా మండల తహాశీల్దార్ జె. రాములమ్మను ఆదేశించారు. ఈ భూములను పూర్తి సర్వే చేసి నివేదిక సమర్పిస్తామని తదుపరి ప్రభుత్వ ఆదేశాలను అనుసరించి గిరిజనులకు న్యాయం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయుడు చల్ల జగన్, డిప్యూటీ తహసిల్దారు కే.సన్యాసినాయుడు, వీఆర్వో వీర్రాజు సచివాలయ సర్వేయర్లు సిబ్బంది,గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

55 సెకండ్లలో హనుమాన్ చాలీసా పఠనం

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం, పాత బొబ్బిలికి చెందిన, విజయనగరం మున్సిపల్ బిల్లు కలెక్టర్ వెలగాడ తాతబాబు తనయుడు ,జయ పవన్ కళ్యాణ్ (ఎం.టెక్), 55 సెకండ్స్ లో హనుమాన్ చాలీసా పఠించి ఇంటర్నేషనల్ బుక్ అఫ్ రికార్డ్స్ లో స్థానం పొందారు. ఆయనను బీజేపీ నేత పుల్లెల శ్రీనివాసరావుతో పాటు మరికొందరు పెద్దలు అభినందించారు.

జిల్లాలో రైతు బజార్లు, మార్కెట్ కమిటీల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకులు విజయ సునీత శుక్రవారం విజయనగరం పట్టణంలోని మూడు రైతు బజార్లు మరియు మార్కెట్ కమిటీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, మార్కెటింగ్ శాఖ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించి, మార్కెట్లలో వ్యవస్థాపిత సదుపాయాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో భాగంగా, రైతులకు అందుతున్న సౌకర్యాలు, కూరగాయల ధరలు, మార్కెట్ కమిటీల విధానం గురించి అధికారులతో చర్చించారు. మార్కెట్ ప్రాంతాలలో పరిశుభ్రత, డ్వాక్రా షాపులు, విక్రయించే ఉత్పత్తుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ పి. సుధాకర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ కిరణ్, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి (డాట్మో) బి. రవి కిరణ్ తో పాటు మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ, ఈ.ఈ, డి.ఈ గార్లు పాల్గొన్నారు.

పరిశ్రమలో మాక్ డ్రిల్ కార్యక్రమం

విశాలాంధ్ర-రాజాం : రాజాంలో శుక్రవారం బొబ్బిలి రోడ్డులో ఓ జూట్ పరిశ్రమలో అగ్నిమాపక శాఖ అధికారులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆయా భవనాల్లో ఉండే వారు ఎలా స్పందించాలి, తక్షణం చేయాల్సిన పనులేంటి అనేవి యాజమాన్యంకు, కార్మికులకు సూచించారు. సిబ్బంది వివిధ పరిస్థితులలో ఎలా వ్యవహరించాలో తెలుసుకునేలా చేయడానికి ఈ మాక్ కార్యక్రమం చేపట్టినట్లు అగ్నిమాపక అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

సారా రహిత సమాజం కోసం ఎక్సైజ్ శాఖ సిబ్బందికి సహకరించాలి

ఎక్సైజ్ శాఖ సీఐ పామోటి చిన్నమనాయుడు

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాటు సారా నిర్మూలనకు మరియు నాటు సారా రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చడానికి చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి.చిన్నం నాయుడు మరియు సిబ్బంది కలిసి పట్టణంలోని పలు ప్రాంతాల్లో బస్టాండ్, అన్నా క్యాంటీన్, మున్సిపల్ ఆఫీస్, సామాజిక ఆసుపత్రి, మండల అభివృద్ధి కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం మొదలగు చోట్ల నవోదయం 2.0 గోడ పత్రికలను అతికించి అవగాహన కల్పించారు. ఎవరైనా సారా తయారు చేసిన వారి,అమ్మిన వారి సమాచారాన్ని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బందికి సమాచారం ఇవ్వాల్సిందిగా కోరారు.

రాజాంలో ఘనంగా హోలీ సంబరాలు

విశాలాంధ్ర-రాజాం :రాజాం పట్టణంలో శుక్రవారం హెూలీ సంబురాలు ఘనంగా జరిగాయి. ముఖ్యంగా యువతీ యువకులు సంబురాల్లో మునిగారు. రాజాం పట్టణంలోని పలు వీధులలో చిన్న,పెద్ద తారతమ్యం లేకుండా సంతోషకరమైన వాతావరణంలో రంగులు ఒకరిపై ఒకరు చల్లుకున్నారు. దోస్తులతో కలిసి బైక్‌లపై తిరుగుతూ రంగులు పూసుకుంటూ సందడి చేస్తూ ఆనందంగా గడిపారు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన రాజాంలో నివసిస్తున్నటువంటి మర్వాడీలు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు రాజస్థానీలు పాటలు పాడుతూ హెూలీ ఆడారు. మహిళలు ప్రత్యేక నృత్యాలు చేస్తూ వేడుకలు చేసుకుని ఆనందంగా గడిపారు.

పన్నుల వసూళ్లపై అధికారుల దృష్టి

విశాలాంధ్ర-విజయనగరం: దీర్ఘకాల పన్ను బకాయిలను విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో రెవెన్యూ సిబ్బంది అధిక మొత్తంలో రాబడుతున్నారు. ఆయనే స్వయంగా రంగంలోకి దిగి పన్ను బకాయిలను వసూలు చేస్తున్నారు. అలాగే సచివాలయాల పరిధిలో రెవెన్యూ సిబ్బంది, అడ్మిన్ కార్యదర్శులు చేపడుతున్న పన్ను వసూళ్ళ ప్రక్రియను స్వయంగా పర్యవేక్షణ చేశారు. .సహాయ కమిషనర్ కే. అప్పలరాజు నేతృతంలో రెవెన్యూ సిబ్బంది శుక్రవారం వివిధ ప్రాంతాలలో మొండి బకాయిదారులు వద్దకు వెళ్లి తక్షణమే పన్ను చెల్లించాలని పట్టుబట్టారు. దీంతో చాలామంది పన్నులను చెల్లించారు. కొంతమంది నగదు రూపంలో,చెక్కులు రూపేనా మరి కొంతమంది చెల్లించారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ప్రజలు తమ యొక్క ఆస్తి పన్నులు, ఖాళీ స్థలముల పన్నులు, నీటి చార్జీలను వెంటనే చెల్లించి నగర అభివృద్ధికి సహకరించాలని అన్నారు. శతశాతం పన్ను వసూలే లక్ష్యంగా తాము కృషి చేస్తున్నామన్నారు. ఇందుకోసం సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. పన్నులు చెల్లించని వారు వడ్డీ భారం కూడా భరించాల్సి వస్తుందన్నారు. పన్నులు చెల్లింపులకు వసూలుబాటు నిమిత్తం ఒక ఆర్థిక సంవత్సరాన్ని నాలుగు త్రై మాసికాలుగా విభజించడం జరిగిందన్నారు. అయినా గాని చాలామంది పన్నులు చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజలు చెల్లించిన పన్నులతోనే నగరంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. న్యాయబద్ధంగా ప్రతి ఒక్క ఆస్తిదారుడు విధిగా నగరపాలక సంస్థకు పన్నులు చెల్లించాల్సిందేనని అన్నారు. లేని పక్షంలో ఇళ్ల కులాయి కనెక్షన్లను, కరెంటు కనెక్షన్లను నిర్బంధంగా తొలగించి వేస్తామని స్పష్టం చేశారు. పన్నులను విజయనగరం నగరపాలక సంస్థ కార్యాలయంలో గాని, సచివాలయాలలో గాని నేరుగా చెల్లించవచ్చన్నారు. లేదా వాట్సాప్ ఆన్లైన్లో గాని చెల్లించే అవకాశం కూడా ఉందన్నారు.

ఉద్రూతలూగించిన గుర్రాల పరుగు ప్రదర్శన

- 2వ రోజు ముత్యాలమ్మ తీర్థ మహెూత్సవం
- కడుపుబ్బ నవ్వించిన బుర్రకథ బృందం
- కేరింతల నడుమ డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని సోంపురం గ్రామ ఇలవేల్పు శ్రీ ముత్యాలమ్మ తీర్థ మహెూత్సవం రెండవ రోజు శుక్రవారం గ్రామ పెద్దలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈతీర్థ మహెూత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలోని భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకాలు ధూప, దీప నైవేద్యాలతో ప్రత్యేక పూజలను నిర్వహించి తమ మొక్కులనుచెల్లించుకున్నారు. అలాగే మధ్యాహ్నం 4 గంటల నుంచి ఏర్పాటు చేసిన గుర్రాల పరుగు ప్రదర్శన ఉద్రుత లూగించింది. ఈ పోటీలలో గెలుపొందిన గుర్రాల విజేతలకు గ్రామ పెద్దలు చేతుల మీదగా నగదు బహుమతులు అందజేశారు. సాయంత్రం 6 గంటల నుండి ఏర్పాటు చేసిన బుర్రకథ బృందం చూపర్లను గ్రామస్తులను కడుపుబ్బ నవ్వించింది. రాత్రి 9గంటలకు ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం యువతచే కేరింతలు కొట్టించింది.అలాగే శనివారం మధ్యాహ్నం నాలుగు గంటలకు ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహించబడునని ఈ తీర్థ మహెూత్సవాన్ని చుట్టుపక్కల గ్రామ ప్రజలు విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు కోరారు.

కొత్తవలస : మండలంలోని చిన్న రావు పల్లి గ్రామంలో గల శ్రీ గుండమ్మ బాల పేరంటాలు, భూసాల అప్పలనాయుడు తీర్థ మహెూత్సవ వేడుకల్లో భాగంగా నిర్వాహకులు బూసాల రామకృష్ణ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన గుర్రపు పరుగుపందెం పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.15000, ద్వితీయ బహుమతిగా రూ.12000, తృతీయ బహుమతిగా రూ.10,000, 4వ బహుమతిగా రూ.8వేలు, 5వ బహుమతిగా రూ.6000 రూపాయల నగదును అందజేశారు. అలాగే ఉదయం నుంచి గ్రామస్తులు పెద్దఎత్తున పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థ మహెూత్సవంలో భాగంగా సాయంత్రం బాలు రైడర్స్ వారిచే డాన్స్ బేబీ డాన్స్, బంగారమ్మ మహిళా కోలాట ప్రదర్శన కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూసాల దేముడు, మాజీ సర్పంచ్ బూసాల రమణ, కాటకాపల్లి సర్పంచ్ పీతల క్రిష్ణ, కంటకాపల్లి సర్పంచ్ మదిన అప్పలరమణ, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్యాకేజీ మోసపూరితం

స్టీల్ ప్లాంట్‌కు గనులు నిర్వహణకు నిధులు ఇవ్వాలి

విశాలాంధ్ర-బొబ్బిలి : విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని విరమించు కోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణం చర్చి సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు.రాష్ట్ర ప్రభుత్వం జోక్యం ఫలితంగా కేంద్ర స్టీల్ మంత్రి కుమారస్వామి విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,440 కోట్లు ఆర్థిక ప్యాకేజీని ప్రకటించారు. ఈ ప్యాకేజీ దేనికి వినియోగిస్తుందో ఆనాడు స్పష్టంగా ప్రకటించలేదు. ఈలోగా ఈ ప్యాకేజీ పై అంబరాన్ని అంటే సంబరాలు చేశారు. దేశంలోనే గొప్ప ప్యాకేజ్ అని ఎన్డీఏ ప్రభుత్వం ఉక్కు సంకల్పం అని కీర్తించారు. చంద్రబాబు పట్టుదల వల్లే ఈ ప్యాకేజీ సాధ్యమైందని పొగడ్తలతో ముంచెత్తారు. 29 విశాఖ వచ్చిన స్టీల్ మంత్రిని గజమాలతో సత్కరించారు. పాలాభిషేకం చేశారు. మరుసటి రోజు ప్యాకేజీ వ్యవహారం తేటతెల్లమైంది. ప్యాకేజీ ప్లాంట్ కొనే వారిపై భారం తగ్గించే విధంగా ప్లాంట్‌పై ఉన్న అప్పులు తీర్చడానికేనని స్పష్టమైంది. జనవరి 29, 30 తేదీల్లో స్టీల్ ప్లాంట్‌కు వచ్చిన ఉక్కు శాఖ మంత్రి ముఖ్య కార్యదర్శి మీడియాతో మాట్లాడుతూ ఈ ప్యాకేజీ డబ్బులు అప్పులు తీర్చడానికి వినియోగిస్తాం ఉద్యోగులు జీతాలు, ముడి సరుకు కొనుగోలు కోసం ఈ డబ్బు వినియోగించం అని అన్నారు. ఇది పచ్చి మోసం గత వారం రోజుల నుండి స్టీల్ ప్లాంట్లో కాంట్రాక్ట్ కార్మికులను ఐదువేల మందిని పైగా తొలగించేందుకు స్టీల్ యాజమాన్యం అనేక ప్రయత్నాలు చేస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకర్రావు అన్నారు. 32 మంది ప్రాణ త్యాగాలతో ఉత్తరాంధ్రకు ప్రభుత్వ రంగ సంస్థలు సాధించుకుంటే ఈరోజు అధికారంలో ఉన్న పార్టీలు మోడీకి అమ్ముడుపోయి ఉత్తరాంధ్రకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని అన్నారు. మన రాష్ట్రంలో ప్రకాశం అనంతపూర్ జిల్లాలో ఐరన్ హెూరు లిమిటెడ్ సర్వే చేసి మర్లపాడు బ్లాక్ లో 77 మిలియన్ టన్నులు, కొనిజేడు బ్లాక్ లో 7 మిలియన్ టన్నులు ఇనుప ఖనిజం రిజర్వులు ఉన్నాయని నివేదిక సమర్పించింది. సిఐటియు ఆ ఘనులు విశాఖ స్టీల్ ప్లాంట్ కేటాయించాలని కోరింది. కేంద్రంలో మోడీ ప్రభుత్వం రాష్ట్రంలో గత, ప్రస్తుత ప్రభుత్వాలు మోడీ ప్రభుత్వానికి అమ్ముడుపోయి ఉత్తరాంధ్రకు తీవ్రమైన ద్రోహం చేస్తున్నారని అన్నారు. 3 లక్షల కోట్లు విలువచేసే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ వాళ్లకు కారు చౌకగా అమ్మడం అన్యాయమని అన్నారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయకపోగా ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమను అమ్మడం అత్యంత దుర్మార్గమని అన్నారు విశాఖ స్టీలు ప్లాంట్ అమ్మకానికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటాలకి కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు జి శంకర్రావు భాస్కరరావు ఎస్ఎఫ్ఐ నాయకులు మణికుమార్ కిరణ్ కార్మికులు పాల్గొన్నారు.

కుమ్మపల్లిలో శ్రీ సీతారాముల ఆలయ పునః ప్రతిష్ట

పాల్గొన్న శృంగవరపుకోట మాజీ ఎమ్మెల్యే కడుబండి

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని కుమ్మపల్లి గ్రామంలో శ్రీగణపతి,శ్రీకృష్ణా సహిత,శ్రీసీతారాముల ఆలయ పునః ప్రతిష్ట కార్యక్రమం గత రెండు రోజులుగా గ్రామస్తులు వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆలయ పునఃప్రతిష్ట కార్యక్రమానికి శృంగవరపు కోట మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు హాజరై విగ్రహాలకి క్షీరాభిషేకం చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి స్వామివార్ల ఆశీస్సులు పొందారు. అనతరం గ్రామంలో జరిగిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమములో ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, సర్పంచ్ నౌడు అరుణ,నౌడు శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

16న 20వ శ్రీమజ్జి గౌరి భద్రకాళి వార్షికోత్సవం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : మండలం పరిధిలో గల పెదమానాపురం సంతతోటలో ఉన్న శ్రీ మజ్జి గౌరి భద్రకాళి 20 వ వార్షికోత్సవం ఈ నెల 16 వ తేదీన అనగా ఆదివారం జరుపబడునని జడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, మరియు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేసారు. కావున చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందుతారని కోరారు.

సీఎం సహాయనిధి ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోండి

ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రజలు ప్రభుత్వానికి అండగా ఉండాలని ఎమ్మెల్యే బేబీ నాయన కోరారు. నియోజకవర్గ పరిధిలో పేద మధ్యతరగతి వారికి ఆరోగ్య సమస్యలు రీత్యా, సీఎం సహాయనిధి నిధులు పట్టణం మరియు నాలుగు మండలాల పరిధిలో సుమారు రూ15 లక్షల రూపాయుల ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం ద్వారా అందేలా కృషి చేసి, శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో లబ్ధిదారులకు ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదగా పలువురు అందజేశారు.

గదబవలస గిరిజనుల సాగు భూమికి పట్టాలు ఇవ్వాలి

సిపిఎం జిల్లానాయకుడు చల్లా జగన్

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని పెదక్రిష్టరాజపురం పంచాయతీ శివారు గదబవలస గిరిజన రైతుల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకుడు చల్లా జగన్ కోరారు.ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గదబవలస గిరిజనులతో శుక్రవారం ఆయన మాట్లాడారు.గ్రామంలో 35 గిరిజన కుటుంబాలు స్వాతంత్రం పూర్వం నుండి అక్కడ నివసిస్తున్నారని గిరిజనుల హక్కుగా బంజరు భూమిని ఈనాం భూమిని సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నా నేటికీ ఒక్కరికి కూడా సెంటు భూమికి ఏ ప్రభుత్వం పట్టా ఇవ్వకపోవడం చూస్తే అమాయక గిరిజనులపై ప్రభుత్వాలకు, అధికారులకు ఎంత చిత్త శుద్ధి ఉందో తెలుస్తుందన్నారు. గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములకు పట్టాలు లేకపోవడం వలన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రైతు భరోసా,పీఎం కిసాన్ వంటి పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఎటువంటి రుణ పరపతి దక్కే అవకాశం లేకుండా పోవడంతో ఆర్థికంగా గిరిజనలు నష్టపోతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా గదబవలస గిరిజనుల సాగు భూములను సర్వే చేసి సాగులో ఉన్న రైతులకు పట్టాలు వెంటనే ఇవ్వాలని లేని పక్షంలో పోరాటం చేస్తామని జగన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్, గేదలచిన్నయ్య, కుమ్మరిలక్ష్మణరావు, నాగేష్ తదితర గిరిజన పెద్దలు పాల్గొన్నారు.

వైసిపి మండల అధ్యక్షుడిగా మీసాల వరహాలునాయుడు

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నూతన అధ్యక్షునిగా మాజీ జడ్పిటిసి మీసాల వరహాలు నాయుడుని ఎంపిక ఆ పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేయడానికి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు నూతన నియమకాలను శ్రీకారం చుట్టారు అందులో భాగంగా చీపురుపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మీసాల వరాల నాయుడు ని అధిష్టానం నియమించారు అని స్థానిక పార్టీ నాయకులు వరహాల నాయుడుని ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి అయిన ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు మరియు జడ్పిటిసి ప్రతినిధి అయిన వలిరెడ్డి శ్రీనివాస నాయుడు, నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు బెల్లాన వంశీకృ ఆ పార్టీ నాయకులు మాజీ ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్ధన, వైస్ ఎంపీపీ ప్రతినిధి మరియు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పతివాడ రాజారావు, మాజీ సోసైటీ అధ్యక్షులు రేవల్ల సత్తిబాబు, వైస్సార్ పార్టీ నాయకులు గవిడి సురేష్, అద్దురి కృష్ణ, రౌతు పైడిరాజు, కంచుపల్లి అశోక్, పనస వెంకట్, పాండ్రంకి వాసు, కందుల కృష్ణ, కర్రోతు ప్రసాద్, పతివాడ అఖిల్, రొబ్బి చిన్ని, గణేష్, ప్రభాత్ కుమార్, వెంకీ, నర్సింగ్, అప్పుడు తదితరులు పాల్గొన్నారు.

సాగుచేస్తున్న రైతులకు భూహక్కులు కల్పించాలి

సిపిఎం పార్టీ నాయకులు గాడి అప్పారావు

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలం కొత్తసుంకరపాలెం, పాతసుంకరపాలెం గ్రామాల్లో పలుపురు రైతుల సాగులో ఉన్న భూములకు పూర్తి స్థాయి హెూక్కులు కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గాడి అప్పారావు డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా శుక్రవారం వివిధ గ్రామాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి భూములు గత 80నుండి 90 సంవత్సరాలుగా రైతులు సాగుచేసుకున్న భూములకు భూహక్కులు ఇంత వరుకు కల్పించలేదని రైతులు తమవద్ద ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి భూహక్కులు కల్పించాలని, పట్టాదారు పాసుపుస్తకాలను అందజేసి రైతుభరోసా ఇచ్చి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నేడే స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రపై అవగాహన సదస్సు

కమిషనర్ రామప్పలనాయుడు

విశాలాంధ్ర-రాజాం: రాజాం పురపాలక సంఘం పరిధిలో ప్రతీ మూడవ శనివారం నిర్వహించే స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం తేది 15-03-2025 న సింగల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం పై అవగాహన అనే అంశంపై నిర్వహించబడును. ఈ కార్యక్రమం పై అవగహన సదస్సును నటరాజ కళ్యాణ మండపం చీపురుపల్లి రోడ్ నందు ఉదయం 11.00 గంటలకు నిర్వహించబడును.ఈ కార్యక్రమానికి పట్టణంలో ఉన్న వీధి వ్యాపారస్తులు, బట్టలు వ్యాపారస్తులు, కిరాణా దుకాణదారులు, హెూటల్, చికెన్ దుకాణదారులను, ప్లాస్టిక్ వినియోగించే వ్యాపారస్తులందరును, కళ్యాణ మండపాల యజమానులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, విద్యావేత్తలు, పర్యావరణవేత్తలు, అధికారులు హాజరు కాగలరని మున్సిపల్ కమిషనర్ జె.రామప్పనాయుడు తెలిపారు.